నల్లచెరువుకు జలకళ


నిండుకుండలా మారిన కూకట్‌పల్లి నల్లచెరువు

- ఎడతెరిపి లేని వర్షాలతో నిండుకుండలా మారిన వైనం
- ఫలించిన హైడ్రా అధికారుల కృషి
- పర్యాటక కేంద్రంగా మారే అవకాశం
- ఇప్పటికే బోటింగ్ ట్రయల్ రన్ పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కూకట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నగరంలోనే అత్యధికంగా చెరువులు ఉన్న ప్రాంతంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కూకట్‌పల్లి గ్రామానికే తలమానికంగా ఉన్న నల్లచెరువులో గతంలో కొన్ని ఆక్రమణలు చోటుచేసుకోవడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూములలో ఆక్రమణలు తొలగించారు. నల్ల చెరువు అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించారు.


బోటింగ్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్న హైడ్రా అధికారులు

ఎమ్మెల్యే, హైడ్రా చొరవతో..

నల్లచెరువు అభివృద్ధికి హైడ్రా అధికారులు సుమారు రూ.9 కోట్లతో ప్రణాళికలు రూపొందిం చారు. దానికి అనుగుణంగా 2025, ఫిబ్రవరి, మార్చి మాసంలో పనులు మొదలు పెట్టారు. స్థానికుల నుంచి రైతుల నుంచి కొన్ని ఆటంకాలు ఎదురైనా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు వారితో మాట్లాడి నచ్చజెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం నల్లచెరువును సందర్శించి పట్టాదారులతో మాట్లాడి వారి సందేహాలను తొలగించారు. ఆ తర్వాత చెరువు అభివృద్ధి పనులలో హైడ్రా అధికారులు వేగం పెంచారు. చెరువులో ఉన్న మురుగునీటి పైప్‌లైన్‌లు పూర్తిగా చెరువుకి ఒక వైపు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక పైప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. చెరువులో అప్పటికే పూడిక ఉండటంతో చెరుదానిని తొలగించారు. అదే సమయంలో వర్షాలు కురవడంతో ప్రత్యేకంగా మోటర్లు తీసుకువచ్చి ఏప్రిల్ మాసంలో చెరువులో ఉన్న నీటిని బయటికి తరలించారు. అనంతరం అవసరం ఉన్నంత వరకు మట్టిని తొలగించారు.

అభివృద్ధి పేరుతో చెరువులో ఉన్న నీటిని అధికారులు మోటారు పంపులతో బయటికి తరలించారు. దీంతో చెరువులో నీరు లేకపోవడంతో వెలవెలబోయింది. వర్షాకాలం ప్రారంభంలో వర్షాలు కురిసినప్పటికీ చెరువులోకి నీరు అంతంత మాత్రంగానే చేరుకుంది. అయితే ఆగస్టు మాసంలో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలతో నల్లచెరువు జలకళ సంతరించుకుంది. నిండుకుండలా మారిన చెరువుని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైడ్రా అధికారులు తొలిసారి చేపట్టిన చెరువుల అభివృద్ధిలో సత్ఫలితాలు కనిపిస్తుండటంతో అధికారులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైడ్రా అధికారులు చెరువులో బోటింగ్ ట్రయల్ రన్ నిర్వహించారు. రాబోయే రోజుల్లో నల్లచెరువు రూపురేఖలు పూర్తిగా మారతాయని, పర్యాటక కేంద్రంగా మారబోతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చెరువుకు జలకళ..

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీ నగర్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. వివేక్‌నగర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్, పీపుల్స్ హాస్పిటల్, ప్రతిభ డిగ్రీ కాలేజ్, ఓమ్నీ హాస్పిటల్, శ్రీ చైతన్య కాలేజ్, బాలాజీనగర్ దర్గా, శాంతి నిలయం ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

హౌసింగ్‌బోర్డు భూములు ప్రజా అవసరాలకు వినియోగించాలి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో హౌసింగ్ బోర్డు భూములను ఇకనైనా విక్రయించకుండా స్థానిక ప్రజల అవసరాల కోసం వినియోగించాలని హౌసింగ్‌బోర్డు వైస్‌ఛైర్మన్ వీసీ గౌతమ్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం వీసీని కలిసి జేఎన్‌టీయూ టూ హైటెక్‌సిటీ రోడ్డులోని ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంకు, మూడోఫేజ్‌లోని సిద్ధి వినాయక ఆలయం ఆనుకొని ఉన్న స్థలాన్ని అదే ఆలయం కోసం, కేపీహెచ్‌బీలో చర్చి, కైత్లాపూర్‌లో కమ్యూనిటీ హాల్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ కోసం స్థలాలను కేటాయించాలని వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ప్రజల కోసం ఆలోచన చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

సఫ్దర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

అల్లాపూర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఆల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ జీహెచ్‌ఎంసీ అధికారి డీఈ శంకర్‌తో కలిసి సఫ్దర్‌నగర్‌లో శుక్రవారం పర్యటించారు. సఫ్దర్ నగర్‌లో స్థానికులు రోడ్ల పరిస్థితి బాగా లేదని, కొత్తవి వేయాలని కోరడంతో కార్పొరేటర్, అధికారులు పర్యటించారు. కొత్త సీసీ రోడ్డుకు ఎస్టిమేషన్ అందించాలని, నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ పాల్గొన్నారు.

పార్కులో బోర్ పనులు ప్రారంభం


బోర్ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీ పార్కులో నూతనంగా వేస్తున్న బోరును కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హైదర్‌నగర్‌లో చెరువులు, పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా సమతానగర్ పార్కులో బోరు పనులు ప్రారంభించామని తెలిపారు. వ్యాయామం దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రోజూ అరగంట సమయం వాకింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాకర్స్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు


పోలీసుల అదుపులో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

హైదర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావ్ సేవ్ హైదరాబాద్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో జ్వరంతో ఇంటి వద్ద ఉన్న తనను అక్రమంగా అరెస్టు చేశారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు చేయడం కాదని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి చూపించాలని ఆయన అన్నారు. నగరంలో సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేవారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువయ్యారని విమర్శించారు. వర్షాలు పడడంతో రోడ్లన్ని గుంతలమయమై చెరువులను తలపిస్తున్నాయని, మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్నార


కూకట్‌పల్లి రైతుబజార్ వద్ద కంద మొక్కల అమ్మకం

జోరుగా కంద మొక్కల అమ్మకాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బోనాల అమావాస్య కోసం భక్తులు కంద మొక్కల కోసం అన్వేషిస్తున్నారు. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి కేపీహెచ్‌బీకి రావడం కనిపించింది. జేఎన్‌టీయూ-హైటెక్‌సిటీ రోడ్డులోని కూకట్‌పల్లి రైతుబజార్ ప్రాంతంలో జోరుగా అమ్మకాలు సాగిస్తున్నారు. కంద మొక్కలు తీసుకెళ్లి ఆలయాల్లో పూజారికి ఇచ్చే సాంప్రదాయం ఉంటుందని భక్తులు చెబుతున్నారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఒక్కో కంద మొక్కను రూ.100-150 వరకు విక్రయిస్తున్నారు. కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్టాపు ప్రాంతాల్లోనూ భక్తులకు అందుబాటులో ఉంచారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

బాలానగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర పర్లి నుంచి గంజాయిని కొనుగోలు చేసి బాలానగర్‌లో విక్రయిస్తున్న ముగ్గురు యువకులను బాలానగర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. బాలానగర్ రాజు కాలనీకి చెందిన కౌషిక్(21), రఘు(25), అభిషేక్(20) లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 70గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 41, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 55, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 15, బీన్స్ 85, క్యారెట్ 47, గోబి పువ్వు 20, దొండకాయ 40, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 15, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 115, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ముగిసిన దుర్గాభవానీ ఆలయ వార్షికోత్సవాలు


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్‌తో స్థానిక నాయకులు

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని దుర్గాభవానీ ఆలయ 13వ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో కార్పొరేటర్ నర్సింహ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, నాయకులు మేకల హరినాథ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, సాయిలు, సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన..

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం జీహెచ్‌ఎంసీ, విద్యుత్ అధికారులతో కలిసి హస్మత్‌పేట బోయిన్ చెరువు వద్ద చేపడుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్‌ఈ గోయయ్య, బోయినపల్లి డీఈ గోపాల్‌రావు, ఏఈలు అఖిల్, మౌనిక, న్యూ బోయినపల్లి ఎలక్ట్రికల్ డీఈ స్వప్న పాల్గొన్నారు.


జవహర్‌నగర్ కనకదుర్గ, కాళికాదేవి, శీతలాదేవి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు




కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

ఫతేనగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పైప్‌లైన్ రోడ్డు జవహర్ నగర్ కాలనీలోని కనకదుర్గా, కాళికాదేవి, శీతలాదేవి ఆలయంలో మహిళలు పూజలు చేశారు. అభిషేకం, కుంకుమార్చన అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో మహిళలకు పసుపు బొట్టు, గాజులు పంపిణీ చేశారు.

రాజా బహదూర్ వెంకటరామారెడ్డికి నివాళి


రాజా బహదూర్ వెంకటరామారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు

బాలానగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాజా బహదూర్ వెంకటరామారెడ్డి సేవలను తెలంగాణ ప్రజలు మర్చిపోరని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెంకటరామారెడ్డి 156వ జయంతిని పురస్కరించుకుని బాలానగర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతిరి సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సభ్యులు ఆర్.రమేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నర్రా దేవేందర్ రెడ్డి, జలంధర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, బి.కృష్ణారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

- డీసీపీ కోటిరెడ్డి


సమావేశంలో పాల్గొన్న డీసీపీ కోటిరెడ్డి, అధికారులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ జోన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీసు అధికారులతో ఆయన శుక్రవారం కొంపల్లి మున్సిపల్‌లోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వినాయక మండపాలను బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని, మండపం వద్ద తప్పనిసరిగా ఒకరు ఉండేలా చూసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో అధికారుల సూచన మేరకు ముందుకెళ్లాలన్నారు. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు, నిమజ్జనాలకు వెళ్లే సమయంలో విద్యుత్ తీగలను గమనించాలని, నిబంధనలు పాటించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా నిమజ్జన కొలనులు


అపరిశుభ్రంగా ఉన్న నల్లగండ్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన కొలను

గచ్చిబౌలి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల దగ్గర పడుతున్నా నిజ్జనాల కోసం చెరువుల వద్ద జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన నీటి కొలన్‌లను శుభ్రం చేయడం లేదు. ముఖ్యంగా శేరిలింగంపల్లి నల్లగండ్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన కొలను పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయింది. నవరాత్రి ఉత్సవాలకు కేవలం నాలుగు రోజులే ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో భక్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినాయక నిమజ్జన కొలనులను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

వర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

షాపూర్‌నగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యూనివర్సిటీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న 15 వర్సిటీల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వర్సిటీల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఉస్మానియా యునివర్సిటీకి వెయ్యి కోట్లు కేటాయించాలని. పీహెచ్‌డీ విద్యార్థికి నెలకు రూ. 25 వేల ఫెలోషిప్ అందించాలని చంద్రకాంత్ కోరారు. సమావేశంలో యూఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి, సంతు, శివ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులు'


కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

కూకట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అమలు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరవాసుల సమస్యలు పరిష్కరించాలని మూసాపేట కార్పొరేటర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సేవ్ హైదరాబాద్ పేరుతో కార్పొరేటర్ సెక్రటేరియట్ ముట్టడికి ప్రయత్నించడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో నగరవాసులు నరకయాతన పడుతున్నారన్నారు. ఎక్కడ చూసినా గుంతలమయంగా మారిన రోడ్లు, అంధకారంగా కాలనీలు, యమపాశాలుగా కరెంటు తీగలు, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఏమాత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి


బీఆర్ఎస్ కార్యకర్తలతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు

కూకట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈ నెల 24న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించే సభను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. శుక్రవారం సాయిబాబానగర్‌లో పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. మియాపూర్ నరేన్‌గార్డెన్‌లో నిర్వహించే సభకు కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, కామర్స్, బీబీఏ కోర్సులను బోధించడానికి ఆసక్తిగల వారు ఈ నెల 25వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ, ఎస్టీ అయితే 50శాతం ఉత్తీర్ణత ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. నెట్/సెట్/పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ నెల 26న మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించి అధ్యాపకులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు, రేపు నేచర్ క్యాంప్

రాయదుర్గం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఫారెస్ట్ ట్రెక్‌పార్కులో సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా టీం బిల్డింగ్, టెంట్‌పిచింగ్, నోక్టర్నల్‌వాక్, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తామన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం 6 నుంచి 9.30గంటల వరకు ఫారెస్ట్ ట్రెక్‌పార్కు. నందు బర్డ్‌వాక్ ఉటుందని, ఈ కార్యక్రమానికి చిన్నారులు, పెద్దలు రావచ్చని చెప్పారు. నేచర్ క్యాంప్, బర్డ్‌వాక్ కార్యక్రమాల్లో పాల్గొనే వారు వివరాల కోసం 73823 07476, 94935 49399లలో సంప్రదించాలని కోరారు.

బాంసెఫ్ మహాసభలను విజయవంతం చేయాలి



బాంసెఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

రాయదుర్గం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బాంసెఫ్ 12వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీవీఎం రాష్ట్ర కన్వీనర్ భూంపల్లి రవితేజ కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం హెచ్‌సీయూలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. ఈ నెల 31న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాంసెఫ్, రాష్ట్రీయమూల్ నివాసి సంఘ్ 12వ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు, మేధావులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశంలోని అనేక సమస్యలపై బాంసెఫ్ పోరాడుతుందని, ఓబీసీ కులగణన చేయాలని, ఈవీఎంలు తొలగించాలని, నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఇలా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అలెక్స్, శశాంక్, ప్రభాస్, గణేష్, నిరాజ్, చేతన్, సురేష్, ఉమేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువుకు జలకళ

- ఎడతెరిపి లేని వర్షాలతో నిండుకుండలా మారిన వైనం
- ఫలించిన హైడ్రా అధికారుల కృషి
- పర్యాటక కేంద్రంగా మారే అవకాశం
- ఇప్పటికే బోటింగ్ ట్రయల్ రన్ పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు


నిండుకుండలా మారిన కూకట్‌పల్లి నల్లచెరువు

కూకట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నగరంలోనే అత్యధికంగా చెరువులు ఉన్న ప్రాంతంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కూకట్‌పల్లి గ్రామానికే తలమానికంగా ఉన్న నల్లచెరువులో గతంలో కొన్ని ఆక్రమణలు చోటుచేసుకోవడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూములలో ఆక్రమణలు తొలగించారు. నల్లచెరువు అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించారు.


బోటింగ్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్న హైడ్రా అధికారులు

ఎమ్మెల్యే, హైడ్రా చొరవతో..

నల్లచెరువు అభివృద్ధికి హైడ్రా అధికారులు సుమారు రూ.9 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. దానికి అనుగుణంగా 2025, ఫిబ్రవరి, మార్చి మాసంలో పనులు మొదలు పెట్టారు. స్థానికుల నుంచి రైతుల నుంచి కొన్ని ఆటంకాలు ఎదురైనా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు వారితో మాట్లాడి నచ్చజెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం నల్లచెరువును సందర్శించి పట్టాదారులతో మాట్లాడి వారి సందేహాలను తొలగించారు. ఆ తర్వాత చెరువు అభివృద్ధి పనులలో హైడ్రా అధికారులు వేగం పెంచారు. చెరువులో ఉన్న మురుగునీటి పైప్‌లైన్‌లు పూర్తిగా చెరువుకి ఒక వైపు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యేక పైప్‌లైన్‌లు ఏర్పాటు చేశారు. చెరువులో అప్పటికే పూడిక ఉండటంతో చెరుదానిని తొలగించారు. అదే సమయంలో వర్షాలు కురవడంతో ప్రత్యేకంగా మోటర్లు తీసుకువచ్చి ఏప్రిల్ మాసంలో చెరువులో ఉన్న నీటిని బయటికి తరలించారు. అనంతరం అవసరం ఉన్నంత వరకు మట్టిని తొలగించారు.

అభివృద్ధి పేరుతో చెరువులో ఉన్న నీటిని అధికారులు మోటారు పంపులతో బయటికి తరలించారు. దీంతో చెరువులో నీరు లేకపోవడంతో వెలవెలబోయింది. వర్షాకాలం ప్రారంభంలో వర్షాలు కురిసినప్పటికీ చెరువులోకి నీరు అంతంత మాత్రంగానే చేరుకుంది. అయితే ఆగస్టు మాసంలో ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలతో నల్లచెరువు జలకళ సంతరించుకుంది. నిండుకుండలా మారిన చెరువుని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైడ్రా అధికారులు తొలిసారి చేపట్టిన చెరువుల అభివృద్ధిలో సత్ఫలితాలు కనిపిస్తుండటంతో అధికారులు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హైడ్రా అధికారులు చెరువులో బోటింగ్ ట్రయల్ రన్ నిర్వహించారు. రాబోయే రోజుల్లో నల్లచెరువు రూపురేఖలు పూర్తిగా మారతాయని, పర్యాటక కేంద్రంగా మారబోతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చెరువుకు జలకళ..


బోర్ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


పార్కులో బోరు పనులు ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీ పార్కులో నూతనంగా వేస్తున్న బోరును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హైదర్‌నగర్‌లో చెరువులు, పార్కులను అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా సమతానగర్ పార్కులో బోరు పనులు ప్రారంభించామని తెలిపారు. వ్యాయామం దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రోజూ అరగంట సమయం వాకింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాకర్స్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


రాజా బాహదూర్ వెంకటరామారెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన రఘునందన్‌రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు

రాజా బాహదూర్ వెంకటరామారెడ్డికి నివాళి

చందానగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాజా బాహదూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలను శుక్రవారం వేమనరెడ్డి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజా బాహదూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ జాయింట్ సెక్రటరీ మూగల రఘునందన్‌రెడ్డి హాజరై కాలనీవాసులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్య వ్యాప్తికి వెంకటరామారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన అడుగు జాడల్లో నేటి యువత పయనించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణరెడ్డి, కొండల్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారిని మరమరాల లడ్డూలతో అలంకరించిన దృశ్యం

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు

చందానగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు వరలక్ష్మి వ్రతాలు చేశారు. చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు చేశారు. లక్ష్మీగణపతి స్వామికి పంచామృతాభిషేకం, అర్చనలు, భ్రమరాంబ దేవికి కుంకుమార్చన, హోమం చేశారు. అనంతరం లక్ష్మీగణపతి స్వామికి కల్యాణం నిర్వహించారు. చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భవాని అమ్మవారికి, శివాజీనగర్ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులు పూజలు చేశారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని నల్ల పోచమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని మరమరాల లడ్డూలతో అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.


నల్లగండ్ల చెరువు వద్ద అపరిశుభ్రంగా ఉన్న నిమజ్జన కొలను

అపరిశుభ్రంగా నిమజ్జన కొలనులు

గచ్చిబౌలి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల దగ్గర పడుతున్నా నిజ్జనాల కోసం చెరువుల వద్ద జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన నీటి కొలన్‌లను శుభ్రం చేయడం లేదు. ముఖ్యంగా శేరిలింగంపల్లి నల్లగండ్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన కొలను పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయింది. నవరాత్రి ఉత్సవాలకు కేవలం నాలుగు రోజులే ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో భక్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినాయక నిమజ్జన కొలనులను శుభ్రం చేయాలని కోరుతున్నారు.


విద్యుత్ స్తంభం నుంచి కట్ చేసి రోడ్డుపై వేసిన కేబుల్ వైర్లు

కట్ చేసి రోడ్డుపైనే పడేశారు!

- కేబుల్ వైర్లతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

గాజులరామారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించి రోడ్డుపై పడవేశారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్ నుంచి ఎల్లమ్మ బండకు వెళ్లే రోడ్డులో తొలగించిన కేబుల్ వైర్లు కుప్పలుగా రోడ్ల పక్కనే ఉన్నాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనాలకు ఈ వైర్లు అడ్డు తగలడంతో జారి పడిపోతున్నారు. తొలగించిన కేబుల్ వైర్లను అధికారులు వెంటనే రోడ్డుపై నుంచి తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

అరెస్టులు కాదు.. పాలనపై దృష్టి పెట్టాలి

- బీజేపీ నేత రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరుతో నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్‌ను, నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో మాయమాటలు చెప్పి మోసం చేస్తూ, అరెస్టులు చేస్తూ నియంతలా వ్యవహరిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి పనులు మానుకుని పాలన మీద, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు తమ పార్టీ ప్రశ్నిస్తుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్, నాయకులు ఎల్లేష్, కృష్ణంరాజు, సీతారామరాజు, వంశీరెడ్డి, నరేందర్‌యాదవ్, జితేందర్, శివసింగ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, నవీన్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.


రవికుమార్‌యాదవ్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు


పోలీసుల అదుపులో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

అక్రమ అరెస్టులు సరికాదు..

హైదర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావ్ సేవ్ హైదరాబాద్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో జ్వరంతో ఇంటి వద్ద ఉన్న తనను అక్రమంగా అరెస్టు చేశారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు చేయడం కాదని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి చూపించాలని ఆయన అన్నారు. నగరంలో సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేవారు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువయ్యారని విమర్శించారు. వర్షాలు పడడంతో రోడన్నీ గుంతలమయమై చెరువులను తలపిస్తున్నాయని, అయినా మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్నారు.



బాంసెఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న బీవీఎం నాయకులు

బాంసెఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

రాయదుర్గం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బాంసెఫ్ 12వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీవీఎం రాష్ట్ర కన్వీనర్ భూంపల్లి రవితేజ కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం హెచ్‌సీయూలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. ఈ నెల 31న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాంసెఫ్, రాష్ట్రీయమూల్ నివాసి సంఘ్ 12వ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు, మేధావులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశంలోని అనేక సమస్యలపై బాంసెఫ్ పోరాడుతుందని, ఓబీసీ కులగణన చేయాలని, ఈవీఎంలు తొలగించాలని, నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఇలా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకవస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అలెక్స్, శశాంక్, ప్రభాస్, గణేష్, నిరాజ్, చేతన్, సురేష్, ఉమేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు నేచర్ క్యాంప్

రాయదుర్గం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఫారెస్ట్ ట్రెక్‌పార్కులో సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా టీం బిల్డింగ్, టెంట్‌పిచింగ్, నోక్టర్నల్‌వాక్, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తామన్నారు. అదే విధంగా ఆదివారం ఉదయం 6 నుంచి 9.30గంటల వరకు ఫారెస్ట్ ట్రెక్‌పార్కునందు బర్డ్‌వాక్ ఉటుందని, ఈ కార్యక్రమానికి చిన్నారులు, పెద్దలు రావచ్చని చెప్పారు. నేచర్ క్యాంప్, బర్డ్‌వాక్ కార్యక్రమాల్లో పాల్గొనే వారు వివరాల కోసం 73823 07476, 94935 49399లలో సంప్రదించాలని కోరారు.

ముగిసిన దుర్గాభవానీ ఆలయ వార్షికోత్సవాలు

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని దుర్గాభవానీ ఆలయ 13వ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో కార్పొరేటర్ నర్సింహ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, నాయకులు మేకల హరినాథ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, సాయిలు, సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్‌తో స్థానిక నాయకులు

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన..

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ నర్సింహ యాదవ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం జీహెచ్ఎంసీ, విద్యుత్ అధికారులతో కలిసి హస్మత్‌పేట బోయిన్ చెరువు వద్ద చేపడుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ఈ గోయయ్య, బోయినపల్లి డీఈ గోపాల్‌రావు, ఏఈలు అఖిల్, మౌనిక, న్యూ బోయినపల్లి ఎలక్ట్రికల్ డీఈ స్వప్న పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న డీసీపీ కోటిరెడ్డి, అధికారులు, మండపాల నిర్వాహకులు

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

- డీసీపీ కోటిరెడ్డి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ జోన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీసు అధికారులతో ఆయన శుక్రవారం కొంపల్లి మున్సిపల్‌లోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వినాయక మండపాలను బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని, మండపం వద్ద తప్పనిసరిగా ఒకరు ఉండేలా చూసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో అధికారుల సూచన మేరకు ముందుకెళ్లాలన్నారు. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు, నిమజ్జనాలకు వెళ్లే సమయంలో విద్యుత్ తీగలను గమనించి తీసుకెళ్లాలన్నారు. నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డా.ఎస్. మల్లారెడ్డి, నాయకులు ఆకుల సతీష్, గిరివర్ధన్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలంలో మండపాలు ఏర్పాటు చేయాలి: ఏసీపీ

గాజులరామారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపాలను ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా ఏసీపీ శంకర్‌రెడ్డి అన్నారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమా గార్డెన్‌లో సీఐ సుధీర్‌కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం గణేశ్ ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ, గణేశ్ మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు బలవంతంగా చందాలు వసూలు చేయొద్దని, మూడు అడుగుల ఎత్తు ఉండేలా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, లడ్డూలను దొంగలు ఎత్తుకెళ్లకుండా మండపం వద్ద కమిటీ మెంబర్ ఒకరు కాపలా ఉండాలని ఏసీపీ సూచించారు. మండపాల వద్ద ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగినా సహాయం కోసం పోలీసులకు ఫోన్ చెయ్యాలని సూచించారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు మురళీ, కిషన్, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటికల్లో సౌకర్యాలు కల్పించండి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): దూలపల్లి, కొంపల్లి ప్రాంతాల్లోని హిందూ శ్మశాసన వాటికలు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీస వసతులు లేక అంత్యక్రియలకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశాసన వాటికల్లో కనీస వసతులు కల్పించకపోవడం సిగ్గుచేటని ప్లకార్డులు పట్టుకొని శుక్రవారం కొంపల్లి, దూలపల్లిల్లోని హిందూ శ్మశాన వాటికల్లో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశాసన వాటికల్లోకి వచ్చేందుకు వీలు లేకుండా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని, పారిశుధ్య నిర్వహణ కొరవడిందన్నారు. స్నానాల గదులు, శవ దహనం కోసం నిర్మించిన నిర్మాణాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు పోసి, నిరుపయోగంగా మార్చారన్నారు. ఐదేళ్లుగా దూలపల్లి శ్మశాసన వాటికలో సమస్యలు తాండవిస్తున్నాయని, ఈ విషయంపై అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ పరిధిలోని శ్మశాసన వాటికలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు.

జ్యువెలరీ షాపులో చోరీ

జీడిమెట్ల, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లోని ధనలక్ష్మి జ్యువెలరీ షాపులో గురువారం అర్ధరాత్రి దాటాక దొంగలు చోరీకి పాల్పడ్డారు. తాళాలు, అద్దాలు పగులగొట్టి షాపులోకి చొరబడ్డ దొంగలు నగలు భద్రపర్చిన లాకర్‌ను తెరిచేందుకు ప్రయత్నించగా తెరుచుకోలేదు. దీంతో రూ.5 లక్షల విలువ చేసే బంగారు నగలు, అర కిలో వెండి ఎత్తుకెళ్లారు. లాకర్ తెరుచుకొని ఉంటే మాత్రం భారీ మొత్తంలో నగలు అపహరణకు గురయ్యేవని షాపు యజమాని పేర్కొన్నారు. జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్‌కు చెందిన కె.నర్సింహాచారి 20 ఏళ్లుగా గ్రామ కమ్యూనిటీ హాల్ ఎదురుగా జ్యువెలరీ షాపు నిర్వహిస్తున్నాడు. బంగారు నగలు తయారు చేయడంతో పాటు ఆభరణాలు కుదవ పెట్టుకుని డబ్బులు ఇస్తుంటాడు. రోజూ మాదిరిగానే గురువారం రాత్రి 10 గంటలకు షాపు మూసివేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు షట్టర్ తాళాలు పగలగొట్టి షాపులోకి ప్రవేశించారు. లాకర్ తెరుచుకోకపోవడంతో బంగారు నగలు, అరకిలో వెండి వస్తువులు తీసుకెళ్లారు. దొంగతనం చేసిన తీరు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు.


కూకట్‌పల్లి రైతుబజార్ వద్ద కంద మొక్కల అమ్మకం

జోరుగా కంద మొక్కల అమ్మకాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బోనాల అమావాస్య కోసం భక్తులు కంద మొక్కల కోసం అన్వేషిస్తున్నారు. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి కేపీహెచ్‌బీకి రావడం కనిపించింది. జేఎన్‌టీయూ-హైటెక్‌సిటీ రోడ్డులోని కూకట్‌పల్లి రైతుబజార్ ప్రాంతంలో జోరుగా అమ్మకాలు సాగిస్తున్నారు. కంద మొక్కలు తీసుకెళ్లి ఆలయాల్లో పూజారికి ఇచ్చే సాంప్రదాయం ఉంటుందని భక్తులు చెబుతున్నారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఒక్కో కంద మొక్కను రూ.100-150 వరకు విక్రయిస్తున్నారు. కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్టాపు ప్రాంతాల్లోనూ భక్తులకు అందుబాటులో ఉంచారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్

బాలానగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర పర్లి నుంచి గంజాయిని కొనుగోలు చేసి బాలానగర్‌లో విక్రయిస్తున్న ముగ్గురు యువకులను బాలానగర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. బాలానగర్ రాజు కాలనీకి చెందిన కౌషిక్(21), రఘు(25), అభిషేక్ (20)లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గెస్ట్ లెక్చరర్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, కామర్స్, బీబీఏ కోర్సులను బోధించడానికి ఆసక్తిగల వారు ఈ నెల 25వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టు పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ, ఎస్టీ అయితే 50శాతం ఉత్తీర్ణత ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. నెట్/సెట్/పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ నెల 26న మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించి అధ్యాపకులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇబ్బందులు'

కూకట్‌పల్లి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అమలుసాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరవాసుల సమస్యలు పరిష్కరించాలని మూసాపేట కార్పొరేటర్ మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సేవ్ హైదరాబాద్ పేరుతో కార్పొరేటర్ సెక్రటేరియట్ ముట్టడికి ప్రయత్నించడంతో పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో నగరవాసులు నరకయాతన పడుతున్నారన్నారు. ఎక్కడ చూసినా గుంతలమయంగా మారిన రోడ్లు, అంధకారంగా కాలనీలు, యమపాశాలుగా కరెంటు తీగలు, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఏమాత్రం ప్రజలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

26న కుత్బుల్లాపూర్ జోనల్ లెవల్ క్రికెట్ సెలక్షన్స్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): 69వ ఎస్‌జీఎఫ్ కుత్బుల్లాపూర్ జోనల్ లెవల్ క్రికెట్ సెలక్షన్స్ ఈ నెల 26న జరుగుతాయని కుత్బుల్లాపూర్ జోనల్ సెక్రటరీ గోనె అరుణజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 17 సంవత్సరాల బాలురు ఇందులో పాల్గొంటారన్నారు. 1.1.2012 తర్వాత జన్మించిన 14 సంవత్సరాల బాలురు, 1.1.2009 తర్వాత జన్మించిన 17 సంవత్సరాల బాలురు అర్హులని, ఒక ఏజ్ గ్రూప్‌లో ఆడిన వారు మరొక ఏజ్ గ్రూప్‌లో ఆడకూడదన్నారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే విద్యార్థులు స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డును చింతల్ హెచ్‌ఎంటీ కాలనీలోని ఆర్‌డీఎస్ క్రికెట్ అకాడమీలో అందజేయాలన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నం. 9290496443కు కాల్ చేయాలన్నారు.


బంజారా దేవతకు పూజలు నిర్వహిస్తున్న భాస్కర్ తదితరులు

నెహ్రూనగర్‌లో ఘనంగా తీజ్ పండుగ

షాపూర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో మహరాజ్ రామ్‌సింగ్ తనయుడు దశరథ్ ఆధ్వర్యంలో లంబాడీ సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పే తీజ్ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పెళ్లికాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పాటు ప్రకృతిని ఆరాధిస్తూ మొలకల (తీజ్) పండుగను జరుపుకొంటారన్నారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌నాయక్, దళిత సంఘాల నాయకులు ప్రశాంత్, మన్య నాయక్, రామునాయక్, ముకుందరావు,బంజారా కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి గుడిలో ప్రత్యేక పూజలు

షాపూర్‌నగర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా నేడు సూరారం డివిజన్‌లోని జీడిమెట్ల బస్సు డిపో ఎదురుగా నల్లగుట్టపై గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ అముర ఇంద్రసేనాగుప్తా తెలిపారు. ఉదయం 6 గంటలకు స్వామివారి అభిషేకం, అర్చనలు, సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఊరేగింపు ఉంటుందని, అనంతరం తీర్థప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.


పోలీసులు అరెస్ట్ చేసిన నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ నాయకులు

'బీజేపీ బలపడుతోందనే ముందస్తు అరెస్టులు'

నిజాంపేట,ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ బలపడుతోందన్న భయంతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు భిక్షపతి అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయటానికి చలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి బయలు దేరుతున్న నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు.

'ప్రతిపక్ష నాయకుల అరెస్టు సరికాదు'

దుండిగల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): 'సేవ్ హైదరాబాద్ -చలో సెక్రెటేరియట్' పేరిట రాష్ట్ర బీజేపీ నాయకులు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో దుండిగల్ పోలీసులు శుక్రవారం ఉదయమే దుండిగల్ మండల పరిధిలోని బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు పోలీసులు అరెస్టు చేసిన వారిలో దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ కోశాధికారి కొమ్ము ప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా ఉందని, చేత కాని పాలకులు, చేత కాని పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతి పక్ష నాయకులను అరెస్టు చెయ్యడం సరి కాదన్నారు.


దుండిగల్ పోలీస్ స్టేషన్ వద్ద అరెస్టయిన బీజేపీ నాయకులు

వర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

● యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

షాపూర్‌నగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యూనివర్సిటీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న 15 వర్సిటీల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వర్సిటీల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్లు, బోధనేత సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఉస్మానియా యునివర్సిటీకి వెయ్యి కోట్లు కేటాయించాలని. పీహెచ్‌డీ విద్యార్థికి నెలకు రూ. 25 వేల ఫెలోషిప్ అందించాలని చంద్రకాంత్ కోరారు. సమావేశంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి, సంతు, శివ, కృషి పాల్గొన్నారు.


విద్యుత్ సిబ్బంది రోడ్డుపై పడేసిన కేబుల్ వైర్లు

కట్ చేసి రోడ్డుపైనే పడేశారు!

● కేబుల్ వైర్లతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

గాజులరామారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించి రోడ్డుపై పడవేశారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్ నుంచి ఎల్లమ్మబండకు వెళ్లే రోడ్డులో తొలగించిన కేబుల్ వైర్లు కుప్పలుగా రోడ్ల పక్కనే ఉన్నాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనాలకు ఈ వైర్లు అడ్డు తగలడంతో జారి పడిపోతున్నారు. తొలగించిన కేబుల్ వైర్లను అధికారులు వెంటనే రోడ్డుపై నుంచి తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

ఆకట్టుకుంటున్న గణనాథుడి విగ్రహాలు

వివిధ ఆకృతులు, రంగుల్లో వినాయకులు

విక్రయానికి సిద్ధం చేసిన వ్యాపారులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గణేశుడి విగ్రహాల విక్రయ కేంద్రాలు సిద్ధమయ్యాయి. కుత్బుల్లాపూర్‌లోని చింతల్ నుంచి జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వరకు గల హెచ్‌ఎంటీ రోడ్డు, ఉషోదయ చౌరస్తా నుంచి గాజులరామారం వరకు, సాగర్ హోటల్ నుంచి గండిమైసమ్మ, కొంపల్లి నుంచి సుచిత్ర వరకు రోడ్లకు ఇరువైపులా గణనాథుడి ప్రతిమలను అందుబాటులో ఉంచారు. వీటిలో పలు విగ్రహాల ఆకృతులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పార్వతిదేవి ఒడిలో కూర్చున్న బొజ్జగణపయ్య, నెమలి, గోవుపై ఆసీనుడైన వినాయకుడుతో పాటు వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన విగ్రహాలను విక్రయానికి ఉంచారు. మూడు అడుగుల ఎత్తు విగ్రహాలను రూ.5 వేల నుంచి రూ. 7 వేల వరకు, 10 అడుగుల ఎత్తు విగ్రహాలను రూ.30 వేల వరకు విక్రయిస్తున్నారు.


పార్వతీదేవి ఒడిలో కూర్చున్న గణేశుడు


నెమలి వాహనంపై వినాయకుడు


గోవుపై ఆసీనుడైన గణపయ్య


విక్రయానికి ఉంచిన పది అడుగుల విగ్రహం


రోడ్డుపైకి చేరిన కెమికల్ ఆయిల్


గాయపడ్డ వాహనదారుడికి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

రోడ్డుపై ఆయిల్.. అదుపుతప్పి కింద పడ్డ వాహనదారులు

జీడిమెట్ల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఎంటీఏఆర్ టెక్నాలజీస్ పరిశ్రమ నిర్లక్ష్యంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. కంపెనీ నుంచి రహదారిపైకి కెమికల్ ఆయిల్ చేరి.. వాహనదారులు అదుపుతప్పి కింద పడ్డారు. పలువురు వాహనదారులకు గాయాలయ్యాయి. రోడ్డుపైకి ఆయిల్ వస్తోందని చెప్పినా కంపెనీ యజమాన్యం పట్టించుకోలేదు. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ట్రాఫిక్ స్తంభించింది. కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యంపై స్థానికులు మండిపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గెస్ట్ లెక్చరర్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. కె.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, కామర్స్, బీబీఏ కోర్సులను బోధించడానికి ఆసక్తిగల వారు ఈ నెల 25వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సంబంధిత సబ్జెక్టు పీజీలో కనీసం 55శాతం, ఎస్సీ, ఎస్టీ అయితే 50శాతం ఉత్తీర్ణత ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. నెట్/సెట్/పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ నెల 26న మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించి అధ్యాపకులను ఎంపిక చేస్తామని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న డీసీపీ కోటిరెడ్డి, అధికారులు, మండపాల నిర్వాహకులు

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

● డీసీపీ కోటిరెడ్డి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ జోన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీసు అధికారులతో ఆయన శుక్రవారం కొంపల్లి మున్సిపల్‌లోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వినాయక మండపాలను బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని, మండపం వద్ద తప్పనిసరిగా ఒకరు ఉండేలా చూసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

నిమజ్జన కార్యక్రమాల్లో అధికారుల సూచన మేరకు ముందుకెళ్లాలన్నారు. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు, నిమజ్జనాలకు వెళ్లే సమయంలో విద్యుత్ తీగలను గమనించి తీసుకెళ్లాలన్నారు. నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, ఏసీపీలు వెంకటరెడ్డి , బాలగంగిరెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డా.ఎస్. మల్లారెడ్డి, నాయకులు ఆకుల సతీష్, గిరివర్ధన్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలంలో మండపాలు ఏర్పాటు చేయాలి: ఏసీపీ

గాజులరామారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపాలను ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా ఏసీపీ శంకర్‌రెడ్డి అన్నారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమా గార్డెన్‌లో సీఐ సుధీర్‌కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం గణేశ్ ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ, గణేశ్ మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు బలవంతంగా చందాలు వసూలు చేయొద్దని, మూడు అడుగుల ఎత్తు ఉండేలా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, లడ్డూలను దొంగలు ఎత్తుకెళ్లకుండా మండపం వద్ద కమిటీ మెంబర్ ఒకరు కాపలా ఉండాలని ఏసీపీ సూచించారు. మండపాల వద్ద ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలిగినా సహాయం కోసం పోలీసులకు ఫోన్ చెయ్యాలని సూచించారు.మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు మురళీ, కిషన్, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ శంకర్‌రెడ్డి

నేడు, రేపు నేచర్ క్యాంప్

రాయదుర్గం,ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఫారెస్ట్ ట్రెక్‌పార్కులో సాయంత్రం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్‌నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా టీం బిల్డింగ్, టెంట్‌పిచింగ్, నోక్టర్నల్‌వాక్, నైట్ క్యాంపింగ్, క్యాంప్‌ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం,ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తామన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం 6 నుంచి 9.30 గంటల వరకు ఫారెస్ట్ ట్రెక్‌పార్కులో బర్డ్ వాక్ ఉంటుందని, ఈ కార్యక్రమానికి చిన్నారులు, పెద్దలు రావచ్చన్నారు. నేచర్ క్యాంప్, బర్డ్‌వాక్ కార్యక్రమాల్లో పాల్గొనే వారు వివరాల కోసం 73823 07476, 94935 49399లలో సంప్రదించాలని కోరారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం 4వ శుక్రవారాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు అమ్మవార్లను దర్శించుకొని కుంకుమార్చనలు నిర్వహించారు. కొంతమంది అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు తోటి ముత్తైదువులకు వాయినాలిచ్చి పుచ్చుకున్నారు.


రుక్మిణి ఎస్టేట్‌లోని మూడుగుళ్ల ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న భక్తులు


జగద్గిరిగుట్టలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు


ఎన్‌సీఆర్ కాలనీలోని అమ్మవారి ఆలయంలో హారతి తీసుకుంటున్న భక్తులు


కొంపల్లిలోని హిందూ శ్మశాన వాటికలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

హిందూ శ్మశాన వాటికల్లో సౌకర్యాలు కల్పించాలి: బీజేపీ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): దూలపల్లి, కొంపల్లి ప్రాంతాల్లోని హిందూ శ్మశానన వాటికలు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదని, కనీస వసతులు లేక అంత్యక్రియలకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశానన వాటికల్లో కనీస వసతులు కల్పించకపోవడం సిగ్గుచేటని ప్లకార్డులు పట్టుకొని శుక్రవారం కొంపల్లి, దూలపల్లిల్లోని హిందూ శ్మశాన వాటికల్లో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించేందుకు శ్మశానన వాటికల్లోకి వచ్చేందుకు వీలు లేకుండా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని, పారిశుధ్య నిర్వహణ కొరవడిందన్నారు. స్నానాల గదులు, శవ దహనం కోసం నిర్మించిన నిర్మాణాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు పోసి, నిరుపయోగంగా మార్చారన్నారు. ఐదేళ్లుగా దూలపల్లి శ్మశానన వాటికలో సమస్యలు తాండవిస్తున్నాయని, ఈ విషయంపై అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ పరిధి లోని శ్మశానన వాటికలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌సాగర్, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావు, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, ఓబీసీ ఉపాధ్యక్షుడు అశోక్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీ షాపులో చోరీ

- షట్టర్ తాళాలు పగులగొట్టి చొరబడ్డ దొంగలు
- లాకర్ తెరిచేందుకు విఫలయత్నం
- రూ. 5 లక్షల విలువైన బంగారం, వెండితో ఉడాయింపు

జీడిమెట్ల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామం నడిబొడ్డున ఉన్న ధనలక్ష్మి జ్యువెలరీ షాపులో గురువారం అర్ధరాత్రి దాటాక దొంగలు చోరీకి పాల్పడ్డారు. షట్టర్ గ్రిల్స్ తాళలు, అద్దాలు పగులగొట్టి షాపులోకి చొరబడ్డ దొంగలు నగలు భద్రపర్చిన లాకర్‌ను తెరిచేందుకు ప్రయత్నించగా, తెరుచుకోలేదు. దీంతో షాపులో ఉన్న రూ. 5 లక్షల విలువ చేసే 4 తులాల బంగారు నగలు, అర కిలో వెండి ఎత్తుకెళ్లారు. డ్రాలో ఉన్న నగదును తీసుకోలేదు. కాగా, లాకర్ తెరిచుకొని ఉంటే మాత్రం భారీ మొత్తంలో నగలు అపహరణకు గురయ్యేవని షాపు యజమాని పేర్కొన్నారు. జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన కె.నర్సింహాచారి 20 ఏళ్ల గ్రామకమ్యూనిటీ హాల్ ఎదురుగా ఉన్న షట్టర్‌లో ధనలక్ష్మి జ్యువెలరీ షాపును నిర్వహిస్తున్నాడు. ఇక్కడ బంగారు నగలు తయారు చేయడంతో పాటు ఆభరణాలు కుదవ పెట్టుకుని డబ్బులు ఇస్తుంటాడు. రోజూ మాదిరిగానే గురువారం రాత్రి 10 గంటలకు షాపు మూసివేసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు షట్టర్ తాళాలు పగలగొట్టి షాపులోకి ప్రవేశించారు. లాకర్‌ను తెరిచేందుకు ప్రయత్నించగా తెరుచుకోలేదు. దీంతో షాపులో ఉన్న 4తులాలబంగారు నగలు, అరకిలో వెండి వస్తువులు అపహరించుకుపోయారు. కాగా, దొంగతనం చేసిన తీరు మొత్తం సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. బాధితుడు శుక్రవారం ఉదయం జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఐ గడ్డంమల్లేష్, డీఐ కనకయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.



చోరీ జరిగిన జ్యువెలరీ షాపు

రౌడీ బ్రదర్స్‌పై పీడీయాక్ట్ ?

● భూముల కబ్జాకు పాల్పడుతున్న అన్నదమ్ములు

● కౌన్సెలిగ్ ఇచ్చినా ప్రయోజనం నిల్

జీడిమెట్ల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ జోన్ పరిధిలో రౌడీషీటర్లు బరితెగిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఎన్నిసార్లు పిలిపించి కౌన్సెలింగ్ ఇసున్నా వారి తీరులో ఏమాత్రం మార్పు రావడం లేదు. డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రభుత్వం భూములను కబ్జాచేసి పేదలకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుల అండ దండలతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. చివరకు రెవెన్యూ అధికారులు, సిబ్బందిపై కూడా దాడులకు తెగబడుతున్నారు.

● ముఖ్యంగా జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈ రౌడీమూకల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం ప్రాంతానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములపై రౌడీషీట్ ఉంది. దేవేందనగర్‌లో వీరు సాగిస్తున్న ఆగడాలు అన్నీ, ఇన్నీ కావు. సర్వే నంబర్ 307లోని ఎస్ఎఫ్‌సీ భూమిలో గదులు నిర్మించి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారు. గతంలో అనేక కబ్జాలకు పాల్పడిన వీరు.. తాజాగా ప్రస్తుత ప్రభుత్వంలోని నాయకులను తమకు అనుకూలంగా మార్చుకుని కబ్జా దందా కొనసాగిస్తున్నారు.

● ఇటీవల బాలానగర్ ఏసీపీ ఈ రౌడీ బ్రదర్స్‌ను జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వార్నింగ్ ఇచ్చినా ఏమాత్రం తగ్గేది లేదంటూ భూకబ్జాలను కొనసాగిస్తున్నారు. వీరిపై అనేక కేసులు ఉన్నాయి. త్వరలోనే వీరిపై పీడీయాక్ట్ నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

● డాన్ పేరుతో గాజులరామారం ప్రాంతంలో మహిళల పట్ల వీరు ప్రవర్తిస్తున్న తీరుపై కూడా ఇప్పటికే పోలీసులకు సమగ్రమైన రిపోర్టు అందింది. ఇలా ఉండగా, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది వీరికి సహకరిస్తున్నారని, వీరిపై ఈగ వాలకుండా చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు మాత్రం భూకబ్జాలకు పాల్పడుతున్న ఈ రౌడీషీటర్లపై పీడీయాక్ట్ నమోదుకు రంగం చేశారని అధికారులు చెప్తున్నారు.

గణేశ్ మండపాల విద్యుత్ కనెక్షన్ కోసం సంప్రదించండి: ఏఈ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): వినాయక మండపాల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్ తీసుకొనేందుకు తమ సిబ్బందిని సంప్రదించాలని కొంపల్లి ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంపల్లి సబ్ స్టేషన్‌లోని ఏఎంఆర్ గార్డెన్, సెంట్రల్ పార్కు, మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా సాయికృపా అపార్ట్‌మెంట్స్ వారు అసిస్టెంట్ లైన్‌మెన్ డి.సాయికృష్ణ గౌడ్‌ను ఫోన్ నంబర్ 9700193106లో సంప్రదించాలన్నారు. ఎన్‌సీఎల్ కాలనీ, నోబుల్ ఎన్‌క్లేవ్ కాలనీ, సినీప్లానెట్‌రోడ్డు, కేవీఆర్‌రోడ్డు, గార్డెన్‌సొసైటీ, స్వేతశుభమ్, ఐవిజన్, విజయశాంతి ఎన్‌క్లేవ్ ప్రాంతాల వారు జూనియర్ లైన్‌మెన్ జి. కల్కిప్రసాద్ (9160130286)ను సంప్రదించాలి. జయభేరి, బొబ్బిలి, ఆంధ్రా బ్యాంక్ లైన్, ఉమామహేశ్వరి కాలనీవారు జూనియర్ లైన్‌మెన్ డి. అనిల్‌నాయక్ (9849627287)ను, శ్రీనివాస్‌కాలనీ, జయభేరి బ్యాంక్‌కాలనీ, ఫాక్స్‌సాగర్ ప్రాంతం వారు ఆర్టిసన్ పోచమల్లు (9440311198), శివాలయం రోడ్డు, మున్సిపల్‌కాలనీ రోడ్డు, అశ్వనీకాలనీ, దేవేందర్‌కాలనీ, నూజివీడు రోడ్డు, విట్టాస్‌విల్లా, నాగార్జున విల్లాస్ వారు అర్టిసన్ వి.రాజు (9502907422)ను సంప్రదించాలని ఏఈ తెలిపారు. అలాగే, డోలార్‌దన్ రోడ్డు, పోచమ్మగడ్డ, సాయినగర్, మరాఠీగల్లీ, దేవిహోమ్స్, సురేఖ ఆసుపత్రి ఏరియా, వెన్‌సాయి అపార్టుమెంట్ వాసులు ఆర్టిసన్ భరత్‌కుమార్ (9701438492)ను, ఇండస్ట్రియల్ ఏరియా అసిస్టెంట్ లైన్‌మెన్ ప్రవీణ్‌యాదవ్ (7989817588)లను సంప్ర దించాలి. గంగస్థాన్, దూలపల్లి ఎస్సీకాలనీ, తమ్ము ఎవెన్యూస్ వారు జూనియర్ లైన్‌మెన్ టి.మల్లేష్ (9550550143)ను, సాయిహోమ్స్ అయ్యప్ప కాలనీ, 120 యార్డ్స్ అశోక ఆల్మైసన్, ప్రశాంత్‌నగర్‌వారు ఆర్టిసన్ ఎం. మల్లేష్ (9701287112)ను, వీరితోపాటు అత్యవసరమైతే ఎస్‌ఓసీ (8712472594), సబ్ ఇంజనీర్ (9553590396), ఏఈ కొంపల్లి 8712472568, ఏడీఈ కుత్బుల్లాపూర్ 8712472561 నంబర్లలో సంప్రదించాలని ఏఈ సూచించారు.